# ప్రజాసేవే నాకు అలవాటు

- గూడెం ప్రజల సంక్షేమం, అభివృద్ధి నా ఏకైక లక్ష్యం
- ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న వనమా వెంకటేశ్వరరావు

చుంచుపల్లి, నవంబర్ 27 : చిన్నప్పటి నుంచి ప్రజలకు సేవ చేయడమే తనకు అలవాటు అని, పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉండి వారి బాగోగులు చూడడం నా బాధ్యత అని కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొత్తగూడెం పరిధిలోని నందాతండా, కొత్తగూడెం మార్కెట్, ఎదురుగడ్డ, శ్రీనగర్, అశోక్‌నగర్, గడియకట్ట ఏరియా, బొడ్డురాయి సెంటర్, ముదిరాజ్ బజార్ సెంటర్, చాకలిబజార్ సెంటర్, గౌండ్లబజార్ సెంటర్, హరిజనకాలనీ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుసుకొని ఓట్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. నా గమ్యం గూడెం అని, నా గమనం గూడెం ప్రజలు అని అన్నారు. అభివృద్ధి నా ఏకైక లక్ష్యమన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి తాను చేసిన కృషిని చూసి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, మంత్రిగా కూడా పనిచేశానని అన్నారు. ఈసారి కూడా ప్రజలు తనవైపే ఉన్నారని, వలసవాదులను మోసపూరితపు మాటలతో వస్తున్న వారిని తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గ ప్రజలు తనకు దేవుళ్లని, సంక్షేమం ఆర్థిక స్వావలంబన కోసం అనునిత్యం కృషిచేస్తూనే ఉంటానన్నారు. నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే ఏకైక ధ్యేయమన్నారు. కొత్తగూడెం తోపాటు పాల్వంచ పట్టణాలు మండలాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తనను గెలిపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఇప్పుడు వస్తున్న సంక్షేమ పథకాలు అన్ని నిలిచిపోతాయని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ఒక్క బీఆర్ఎస్‌తోనే సాధ్యమనానరు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ యువకులు

## పాల్వంచ పట్టణంలో..

పాల్వంచ, నవంబర్ 27 : బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి వనమా వెంకటేశ్వరరావును కొత్తగూడెంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 86వ బూత్ ఇన్‌చార్జి కుంపటి శివ, యమ్మన భానుతేజ, తోట శరన్, పెంపుల దుర్గాప్రసాద్, గంగపురి శివ, శోభన్, పుల్లయ్య ఓటర్లను కోరారు. పాల్వంచ పట్టణంలోని శ్రీనివాసకాలనీ, బంజారా కాలనీ, కుంటినాగులగూడెంలో ప్రతి గడపకు వెళ్లి ప్రచారం చేశారు. గట్టాయిగూడెం, వడ్డుగూడెం, టీచర్స్ కాలనీలో కడలి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. దమ్మపేట సెంటర్, నెహ్రూనగర్, బాపూజీనగర్ ప్రాంతాల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరుతూ కాల్వ ప్రకాష్, దాసరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.



దమ్మపేట సెంటర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



మ్యానిఫెస్టో, ఓటు వేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న 1వ వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్‌కుమార్

## పాల్వంచ రూరల్‌లో..

పాల్వంచ రూరల్, నవంబర్ 27 : వనమా వెంకటేశ్వరావు విజయాన్ని కాంక్షిస్తూ పాల్వంచ మండలంలోని పాండురంగాపురం, సూరారం, జగన్నాధపురం, నాగారం, లక్ష్మీదేవిపల్లి(ఎస్), ప్రాంతాల్లో నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, పార్టీ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి, పూసల విశ్వనాధం, ఎంపీపీ మడి సరస్వతి, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, లక్ష్మీదేవిపల్లి ఉప సర్పంచ్ రాజశేఖర్, జమ్ముల రాజశేఖర్ పాల్గొన్నారు.

## కొత్తగూడెం కౌన్సిలర్ల విస్తృత ప్రచారం

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 27 : పేద, మధ్య తరగతి ప్రజల సమస్యలు తెలుసుకాబట్టే సీఎం కేసీఆర్ ప్రతి పథకం పేదల కోసమే పెట్టారని, ఇప్పటికే అమలుఅవుతున్న పథకాలే కాకుండా కొత్తగా మరిన్ని పథకాలు అమలు చేయాలంటే ప్రతి ఒక్కరూ కారు గుర్తుపైనే ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మున్సిపల్ కౌన్సిలర్లు పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో 'గడపగడపకు వనమా' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి గడప తలుపును తట్టారు. ప్రతి ఓటరును కలుసుకొని ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చిన పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, కౌన్సిలర్లు మోరె రూప, అజ్మీరా సుజాత, కూరపాటి విజయలక్ష్మి, సాహేరా బేగం, అఫ్జలున్నీషా బేగం, వనచర్ల విమల, మాదా సత్యవతి, గుమ్మడెల్లి కళ్యాణి, మాచర్ల రాజకుమారి, బాలిశెట్టి సత్యభామ, బండి నర్సింహారావు, వేముల ప్రసాద్, యరమల శ్రీనివాసరెడ్డి, రుక్మాంగధర్ బండారి, అంబుల వేణుగోపాల్, కౌడగాని పరమేశ్, పాలోజు సత్యనారాయణచారి, పల్లపు లక్ష్మణ్, బోయిన విజయ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అజ్మీరా పూర్ణ, పిడుగు శ్రీను, కోసున వాసు, ఎంఎ రజాక్, కూరపాటి సుధాకర్, మహ్మద్ యూసుఫ్, సుందర్‌రాజు, గుమ్మడెల్లి దుర్గ, పిల్లి కుమార్, మాచర్ల శ్రీనివాస్, మాదా శ్రీరాములు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు



గట్టాయిగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బొగ్గుబావుల్లో టీబీజీకేఎస్ ప్రచారం



ప్రచారం చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

రామవరం, నవంబర్ 27 : సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని అన్ని భూగర్భగనులు, డిపార్ట్‌మెంట్‌ల్లో వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఏరియా వర్క్‌షాప్, ఆర్‌సీహెచ్‌పీ, జీఎం కార్యాలయం, పీవీకే 5 షాఫ్ట్‌లో టీబీజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ఉద్యోగులను కలుసుకొని కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎస్‌కే గౌస్, శంకర్‌బాబు, రమాకాంత్, చిరంజీవి, బీఆర్ఎస్ నాయకులు, ఉద్యోగులు, కార్యకర్తలు, అవుట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.



భద్రాచలంలోని యూబీ రోడ్డులో తెల్లం వెంకట్రావు రోడ్ షో

## 'రైతుబంధు'ను ఆపిన కాంగ్రెస్‌ను ఓడించండి

### ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం, నవంబర్ 27 : రైతుబంధు డబ్బులు రైతులకు పడకుండా అడ్డుపడిన కాంగ్రెస్‌ను ఓడించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారులతోపాటు పలు కాలనీల్లో ప్రచార రథంపై రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండోవిడత రైతుబంధు సొమ్మును మంగళవారం రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్న సమయంలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడంతో రైతుబంధు నిలిచిపోయిందని అన్నారు. రైతుల కడుపున కాంగ్రెస్ పార్టీ మట్టి కొట్టిందన్నారు. బీఆర్ఎస్ ప్రభంజనంలో కాంగ్రెస్ కొట్టుకుపోవడం ఖాయమని, కాంగ్రెస్ నాయకులు గ్రహించి, బీఆర్ఎస్ పార్టీపై బురద జల్లేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు దుద్దుకూరి సాయిబాబా, దారపునేని రాంబాబు, నర్రా రాము ఆధ్వర్యంలో సాగిన ఈ రోడ్‌షోలో తాండ్ర నరసింహారావు, తాళ్లపల్లి రమేశ్, రేపాక పూర్ణ, మల్లెల లోకేశ్, కావూరి సీతామహాలక్ష్మితోపాటు నాయకులు, పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ



నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616